


Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 144 ఎడిటర్ : జి.రాజేష్ బుధవారం 19 ఆగష్టు 2026 పేజీలు : 6 వెల రూ. 4.00


## కెబిఆర్ పార్క్ చుట్టూ వన్‌వే అమలు



2లో

ఏడాదిన్నరపాటు అమలు కానున్న ఆంక్షలు

ప్లై ఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణం

ట్రాఫిక్ సూచనలను పాటించాలన్న సజ్జన్నార్

### హైకోర్టులో మీడియేషన్ సెంటర్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్




2లో

- ఆర్బిట్రేషన్ సెంటర్ కూడా ఏర్పాటు
- ఏవో పోస్టు భర్తీకి కేబినెట్ ఆమోదం
- సత్వర న్యాయ సేవల విస్తృతం కోసం చర్యలు
- న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

# స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 34 శాతం

- బీసీల జీవితాల్లో మార్పు తెచ్చే అతిపెద్ద నిర్ణయం
- ఎన్నికల హామీ మాత్రమే కాదు.... తమ రాజకీయ సిద్ధాంతం
- ప్రతి బీసీ కుటుంబం గర్వంగా చెప్పుకొనే రోజు ఇది
- టిడిపి వచ్చిన తరవాతనే ఎందరో బిసి నేతలుగా ఎదిగారు
- గ్రామీణ స్థానిక సంస్థల్లో 34, పట్టణ
- స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు
- నిబంధనలకు అనుగుణంగా బీసీ రిజర్వేషన్ల పెంపుపై నిర్ణయం
- బీసీ రిజర్వేషన్ల కోసమే ప్రత్యేకంగా కేబినెట్ సమావేశం
- 28 జిల్లాలకూ జెడ్పీలు ఏర్పాటు- మేయర్, ఛైర్మన్లకు ఇకపై ప్రత్యక్ష ఎన్నికలు
- పంచాయతీ నుంచి పార్లమెంట్ దాకా బీసీలకు వెన్నుదన్నుగా
- బీసీల్లో లెజండరీ నాయకత్వాన్ని అందించింది టీడీపీనే
- ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి,ఐఎన్‌బిటైమ్స్

బీసీలకు అండగా ఉంటామని తమ ప్రభుత్వం మరోసారి రుజువు చేసిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 34 శాతానికి పెంపు అంశంపై శాసనసభలో జరిగిన చర్చలో సీఎం మాట్లాడారు. బీసీల జీవితాల్లో మార్పు తెచ్చే అతిపెద్ద నిర్ణయం ఇది అని చెప్పారు. ఇది ఎన్నికల హామీ మాత్రమే కాదని.. తమ రాజకీయ సిద్ధాంతమన్నారు. హామీ ఇవ్వడమే కాకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు చారిత్రక నిర్ణయమని.. ప్రతి బీసీ కుటుంబం గర్వంగా చెప్పుకొనే రోజు ఇది అని చెప్పారు. తెదేపా రాకముందు రాజకీయ అధికారం కొన్ని వర్గాలకే పరిమితమైంది. ఎన్టీఆర్ వచ్చాకే బీసీలకు ఆ అవకాశం దక్కింది. మా పార్టీలో ఎంతోమంది బీసీలు నేతలుగా ఎదిగారు.

మిగతా 2లో

## చరిత్రలో బీసీలు మరిచిపోలేనిరోజు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై హర్షం
- గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం అమలు



అమరావతి, ఐఎన్‌బిటైమ్స్ : 'చరిత్రలో ఈరోజు బీసీలు మరిచిపోలేని రోజు... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది... గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం అమలు కాబోతున్నాయి...' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి

- మిగతా 2లో

## బిజెపి జేబుసంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం

- ఇష్టం వచ్చినట్లుగా ఓట్లు తొలగించడం అన్యాయం
- 22శాతం ఓట్ల తొలగింపు దుర్మార్గపు చర్య
- తెలంగాణలో సర్ ప్రక్రియను పొడిగించాలి
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ డిమాండ్

2లో



## రాష్ట్రంలో 1.18 లక్షల హెక్టార్లలో కొబ్బరి సాగు

- కోనసీమ కొబ్బరి రైతులకు అండగా ప్రభుత్వం
- దెబ్బతిన్న చెట్టు స్థానంలో కొత్త మొక్క నాటడమే లక్ష్యం
- ఒక్కో మొక్కకు రూ.1,000 సాయం..
- కాలువల్లో పూడికతీతతో ఉప్పునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- శాసనసభలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు




అమరావతి, ఐఎన్‌బిటైమ్స్

కోనసీమలో కొబ్బరి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు తాత్కాలిక ఉపశమనం కాకుండా శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, బండారు సత్యానందరావులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, దెబ్బతిన్న ప్రతి కొబ్బరి చెట్టు స్థానంలో కొత్త మొక్క నాటించడంతో

మిగతా 2లో

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కేబినెట్ నిర్ణయం హర్షణీయం



- బీసీలు ఓటు బ్యాంకు కాదు... తెలుగుదేశం పార్టీకి, కూటమి ప్రభుత్వానికి వెన్నెముక
- హోంమంత్రి వంగలపూడి అనిత

అమరావతి, ఐఎన్‌బిటైమ్స్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం బీసీల రాజకీయ సాధికారతలో చారిత్రాత్మక అడుగు అని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకోవడంలో తాను కూడా భాగస్వామిని కావడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని తెలిపారు. బీసీలు కేవలం ఓటు బ్యాంకు కాదు తెలుగుదేశం పార్టీకి, కూటమికి మొదటి నుంచి వెన్నెముక. పార్టీ కష్టకాలంలోనూ జెండాను వదలకుండా, ఎండనక--వాననక గడపగడపకూ తిరిగి పార్టీని ప్రజల్లో

## ఉద్యమకారుల పోరాటం ఆధారంగా వర్గీకరణ

- త్వరలోనే ఉద్యమకారుల గుర్తింపునకు చర్యలు
- ఛైర్మన్ డాక్టర్ కె. కేశవరావుతో కమిటీ సభ్యులభేటీ.. ఉద్యమకారుల వర్గీకరణ ముసాయిదా,సంక్షేమ
- విధివిధానాలపై కీలక సమీక్ష

2లో



## చరిత్రలో బీసీలు మరిచిపోలేనిరోజు



శాఖ మంత్రి ఎస్.సవిత సంతోషం వ్యక్తంచేశారు. స్థానిక స్వపరిపాలనలో వెనుకబడిన వర్గాలకు సాధికారత కల్పించడంపై శాసనసభలో లఘు చర్చ జరిగింది. మంత్రి సవిత ఈ చర్చను ప్రారంభించారు. బీసీలకు అవకాశం ఇవ్వడం, ప్రాతినిధ్యం కల్పించడం రాజకీయ సాధికారిత కల్పించడం తమ విధి అని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు ఈరోజు మంత్రి మండలిలో ఆమోదించామన్నారు. బీసీలకు ఎన్నికల ముందు ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు జగన్ ప్రభుత్వం కోత పెట్టడం వల్ల 16 వేలకు పైగా పదవులకు బీసీలు దూరమయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారం శాసనసభలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల బిల్లు చర్చ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు ఎస్.సవిత మాట్లాడారు.

## బిజెపి జేబుసంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం

హైదరాబాద్,ఆగస్ట్18: 2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీ తరహాలో ఎన్నికల సంఘాన్ని కూడా తనకు అనుకూలంగా మార్చుకుందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.తెలంగాణలో ఎస్ఐఆర్‌కు ఇంకా సమయం ఇవ్వాలని ఈసీని డిమాండ్ చేశారు.

అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పించాలని ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో తెలంగాణలో ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓటర్ల ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నేపథ్యంలో గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము ప్రతి ఓటు హక్కు కాపాడాలని చూస్తున్నామని అన్నారు.

## కెబిఆర్ పార్క్ చుట్టూ వన్‌వే అమలు

హైదరాబాద్,ఆగస్ట్18 హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వే ట్రాఫిక్ అమల్లోకి వచ్చింది. 18న అమల్లోకి వచ్చిన ఈ ప్రక్రియ నుంచి ఏడాదిన్నరపాటు కేబీఆర్ పార్క్ మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలు పాటించాల్సి ఉంటుంది. హెచ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టిన 7 ఫ్లై ఓవర్లు, 7 అండర్ పాస్‌ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకే వన్ వే ట్రాఫిక్ అమలు చేస్తున్నట్టు సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్టు, రోడ్ నెం.45 మీదుగా ఐటీ కారిడార్‌కు వెళ్లే వాహనదారులు.. కేబీఆర్ పార్క్ జంక్షన్ నుంచి బసవతారకం, ఫిల్మ్ నగర్ మీదుగా రోడ్ నెం.45 చేరుకొని అక్కడి నుంచి ఐటీ కారిడార్‌కు చేరుకోవచ్చని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. హెచ్- సిటీ ప్రాజెక్టులో భాగంగా రూ.1300 కోట్ల వ్యయంతో కేబీఆర్ పార్కు చుట్టూ వీటి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ పార్కు చుట్టూ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేందుకు పార్కు చుట్టూ వన్ వే చేశామని పేర్కొన్నారు.

ఈ నిర్ణయంతో చాలామంది ప్రజలు సంతోషిస్తున్నారని తెలిపారు. 'కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వే కి సహకారం అందిస్తున్నందుకు అందరికి ధన్యవాదములు. అగ్రసేన్ చౌరస్తా రోడ్ నం 45, చెక్ పోస్ట్, వెంకటగిరి దగ్గర కాస్త ఇబ్బంది కలిగింది. డ్రోన్స్ ద్వారా కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తున్నామన్నారు. ఇంకా కొన్ని చోట్ల సూచికలు పెట్టాల్సి ఉంది. సాంకేతికతను ఉపయోగించి ఇంకా ఎటువంటి మార్పులు చేయాలో చూస్తాం. ముఖ్యంగా కొంత మంది సూచనలు పాటించకుండా వచ్చి ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు ఇచ్చే సూచనలు పాటిస్తూ వాహనదారులు ముందుకు వెళ్లాలని సూచిస్తున్నామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## ఉద్యమకారుల పోరాటం ఆధారంగా వర్గీకరణ

హైదరాబాద్,ఆగస్ట్18: తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు గారి నివాసంలో కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కీలక భేటీలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మోతె శోభన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఇటీవల అమరదీపం వేదికగా 16 రోజుల పాటు 13,000 మందికి పైగా ఉద్యమకారులు, ప్రజాసంఘాలు, వివిధ జేఏసీలతో నిర్వహించిన విస్తృత సంప్రదింపుల ద్వారా సేకరించిన అభిప్రాయాలు, విజ్ఞప్తుల ఆధారంగా రూపొందించిన 'చర్చలపై ఒక ముసాయిదా నోట్' పై ఈ సమావేశంలో క్షుణ్ణంగా చర్చించారు.

సేకరించిన క్షేత్రస్థాయి సమాచారం ప్రకారం ఉద్యమకారులను క్రింది గ్రూపులుగా గుర్తించే విధానాన్ని కమిటీ ప్రాథమికంగా పరిశీలించింది. మొదటి కేటగిరీ (అమరుల కుటుంబాలు): ఉద్యమ క్రమంలో అమరులైన వారు సుమారు 1400 మంది వరకు సమాచారం ఉండగా, గతంలో కొందరికి మాత్రమే సహాయం అందింది. మిగిలిన అర్హులైన అమరుల కుటుంబాలను గుర్తించి పూర్తి న్యాయం చేయడం.రెండవ కేటగిరీ (గాయపడిన ఉద్యమకారులు): పోలీసు కాల్పుల్లో, లాఠీచార్జీల్లో శాశ్వత అంగవైకల్యం పొందిన వారు మరియు ఆత్మహత్యాయత్నాల్లో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులు.మూడవ కేటగిరీ (జైలు జీవితం గడిపిన వారు): తొలిదశ (1969), మలిదశ ఉద్యమాల్లో ప్రివెంటివ్ కస్టడీ, బెయిలబుల్/నాన్-బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు ఎదుర్కొన్న శ్రేణులు. ఉద్యమ నిర్మాణంలో క్రియాశీలకంగా పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులు, మహిళా ఉద్యమకారులు, ధూమ్-ధామ్ కళాకారులు మరియు వివిధ సంస్థల సభ్యులు.

## హైకోర్టులో మీడియేషన్ సెంటర్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

అమరావతి,రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం హైకోర్టులో మీడియేషన్ సెంటర్, ఆర్బిట్రేషన్ సెంటర్ ఏర్పాటుకు మంత్రివర్గ సమావేశం లో ఆమోద ముద్ర వేయడం జరిగిందని న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మంగళవారం వెలగపూడి సచివాలయం లో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి వర్గ సమావేశంలో న్యాయ శాఖకు సంబంధించిన రెండు కీలకమైన అంశాలకు ఆమోద ముద్ర వేసిన విషయాలను మంత్రి వెల్లడించారు. 14 మంది సిబ్బందితో మీడియేషన్ సెంటర్ తో పాటుగా 15 మంది సిబ్బందితో ఆర్బిట్రేషన్ సెంటర్ ఏర్పాటుకు ఆమోదముద్ర వేయడం జరిగిందన్నారు. హైకోర్టులో పరిపాలన సౌలభ్యం కోసం ఒక అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ )పోస్టును డైరెక్టరేట్ ఆఫ్ ప్రిజన్స్ క్రింద పనిచేస్తున్న పీపీ లేదా ఏపీపీ ద్వారా డిప్యుటేషన్ పై భర్తీ చేయడానికి కూడా మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపిందని మంత్రి ఫరూక్ తెలిపారు. రాష్ట్రంలో న్యాయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి, విస్తృత చర్యలు తీసుకోవడంలో భాగంగా పరిపాలనాపరంగా కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి, సత్వర న్యాయానికి ప్రత్యేకంగా దృష్టి సారించి న్యాయ శాఖకు సంబంధించిన అన్ని విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే హైకోర్టులో రిజిస్ట్రార్ ( కోర్టు కేస్ అండ్ మేనేజ్మెంట్ )పోస్టు సృష్టికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)చట్టం కింద నమోదయ్యే కేసుల విచారణ కోసం విశాఖపట్నంలో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేశామన్నారు. న్యాయ సేవలను విస్తృతం చేయడం ద్వారా న్యాయ స్థానాలలో పెండింగ్ కేసులను తగ్గించేదుకు వీలు కలుగుతుందని న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలి

ఏలూరు, ఆగస్టు 18 భారత శ్రామిక వర్గం 100 సంవత్సరాల పైబడి పోరాట సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని ఏ ఐ టి యు సి ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాం గే, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

. ఏ ఐ టి యు సి రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా దేశంలో మార్పు రావాలి-- మార్పు కోరాలి అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా ఏలూరు అర్బన్ తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ధర్నాకు ఏఐటీయూసీ ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు అధ్యక్షత వహించారు. డిప్యూటీ తాసిల్దార్ గాయత్రి కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి శ్రీనివాస్ డాంగే, మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసి నాలుగు కార్మిక కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకురావడాన్ని వారు తీవ్రంగా విమర్శించారు.

## నిర్వాసితుల కాలనీలను డిసెంబర్ లోగా పూర్తిచేయాలి

### -జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ఏలూరు, ఆగష్టు, 18 పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల కాలనీలను డిసెంబర్ లోగా పూర్తిచేసి, నిర్వాసితులందరినీ కాలనీలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం పోలవరం ప్రాజెక్ట్ పునరావాసం, కాలనీల నిర్మాణాలకు సంబంధించి భూసేకరణ, కాలనీల నిర్మాణపనులపై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్ట్ మొదటి దశ నిర్వాసితులకు పునరావాస కార్యక్రమాల పూర్తిపై ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నారని, ముఖ్యమంత్రి ఆదేశాల ననుసరించి పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల కాలనీల నిర్మాణ పనులను డిసెంబర్ లోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీలలో ఇళ్ల నిర్మాణ పనులతో పాటు కాలనీలలో రోడ్లు, డ్రైనేజి, అంగన్వాడీ, పాఠశాలలు, త్రాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను నిర్వాసితులను కాలనీలకు తరలించే ముందుగానే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాలనీల నిర్మాణానికి, మౌలిక సదుపాయాల ఏర్పాటు నిమిత్తం ఇంకా చేయవలసిన భూసేకరణను వెంటనే పూర్తిచేయాలన్నారు. భూసేకరణ లో అవకతవకలకు పాల్పడినా, కాలనీల నిర్మాణాల విషయంలో అలసత్వం వహించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 34 శాతం

(మొదటి పేజి (తరువాయి)

ఎర్రన్నాయుడు, యనమల రామకృష్ణుడు, కేఈ కృష్ణమూర్తి, అయ్యన్నపాత్రుడు, కళా వెంకట్రావు, దేవేందర్‌గౌడ్ ఉన్నత స్థాయికి చేరుకున్నారు. 1995లో బీసీలకు ఉన్న 20 శాతం రిజర్వేషన్లను 34 శాతానికి పెంచామన్నారు. తెదేపా పాలనలో బీసీల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపట్టాం. కులవృత్తులు, చేతివృత్తులకు అండగా నిలిచాం. బీసీలకు ఆదరణ కింద 341 పరికరాలను 90 శాతం రాయితీతో ఇచ్చాం. బీసీల కోసం రూ.32 వేల కోట్లు ఖర్చు చేశాం. వడ్డెర్లకు 10 శాతం మైనింగ్ లీజులు ఇస్తున్నాం. నేతన్న సేవ కింద ప్రతి కుటుంబానికి రూ.25 వేలు అందజేస్తున్నాం. మత్స్యకారులకు ప్రతి దశలోనూ అండగా ఉంటున్నాం. 217 జీవో రద్దు చేసి మత్స్యకారులను ఆదుకున్నాం. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణుల జీతాలను రూ.25వేలకు పెంచాం. బీసీలు సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకుంటే రూ.95వేల రాయితీ ఇస్తున్నాం. బీసీలకు విద్య, నైపుణ్యం, ఉపాధి, వ్యాపార, రాజకీయ ప్రాతినిధ్యం ఇస్తాం. మేం తెచ్చిన బీసీ రిజర్వేషన్లు ఎవరికీ వ్యతిరేకం కాదు. రాజ్యాంగ పరిమితులు పాటిస్తూనే సామాజిక న్యాయం చేస్తున్నాం. సమాజంలో ప్రతి



వర్గానికీ అవకాశం కల్పించాలనేది మా లక్ష్యం' అని చంద్రబాబు అన్నారు. అందుకే బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు నాయుడు అన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించడం కేవలం ఎన్నికల హామీ కాదని, అది తమ రాజకీయ సిద్దాంతంలో భాగమని చంద్రబాబు స్పష్టం చేశారు. హామీలు ఇవ్వడంతోనే ఆగిపోకుండా వాటిని అమలు చేసి చూపిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం బిసిలకు రిజర్వేషన్ల విషయంలో చేసిన అన్యాయన్ని సరిచేయడానికి ప్రత్యేక క్యాబినెట్ పెట్టి నిర్ణయం తీసుకున్నట్లు సీఎం చెప్పారు. 2024 ఎన్నికల్లో ఈ స్థాయి గెలుపుకు కారణం బిసిల వల్లేనని చెప్పుకొచ్చారు. 94శాతం స్ట్రయిక్ రేట్ 57శాతం ఓట్లు వచ్చాయంటే అది బిసిల వల్ల, నాయకత్వంపై ఉన్న నమ్మకం వల్ల మాత్రమేనని పేర్కొన్నారు.

బిసిలకు న్యాయం చేయాలని తాను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ నేతలు ఎన్నికలకు ముందే నిర్ణయం తీసుకున్నామన్నారు.

బీసీలకు రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పారు. ఈ రెండు అంశాలకు సంబంధించిన నిబంధనలు చట్టాల్లో ఉన్నాయని వివరించారు. అర్బన్ లోకల్ బాడీల్లో మేయర్లు, మున్సిపల్ చైర్మన్లను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకునే విధానం ఉంటుందని చంద్రబాబు వెల్లడించారు. రాబోయే రోజుల్లో 28 జిల్లా పరిషత్‌లు ఏర్పడే అవకాశం ఉందన్నారు.

బీసీ రిజర్వేషన్లను కాపాడటంలో గత ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు అండగా ఉంటుందనే విషయాన్ని ఈ నిర్ణయం మరోసారి నిరూపించి ఒదన్నారు. టీడీపీ ఆవిర్భావానికి ముందు రాజకీయాల్లో ఫ్యూడలిజం ఉండేదని

చంద్రబాబు వ్యాఖ్యానిం చారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వా మ్యం కల్పించాలనే ఆలోచనతో ముందుకెళ్లారని తెలిపారు.

## రాష్ట్రంలో 1.18 లక్షల హెక్టార్లలో కొబ్బరి సాగు

పాటు కాలువలు, డ్రెయిన్ల పూడికతీత ద్వారా సమస్య మూలాలను పరిష్కరించేందుకు ప్రభుత్వంకృషి చేస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో 1.18 లక్షల హెక్టార్లలో కొబ్బరి సాగు జరుగుతుండగా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే 0.36 లక్షల హెక్టార్లలో కొబ్బరి సాగవుతోందని మంత్రి తెలిపారు. కోనసీమ జిల్లాలో సుమారు 10 వేల హెక్టార్లలో కొబ్బరి తోటలు కౌలు రైతుల ద్వారా సాగవుతున్నాయని వివరించారు. చేపట్టకపోవడంతో సముద్రపు ఉప్పునీరు బ్యాక్ వాటర్ రూపంలో వెనక్కి వచ్చి నేలలో లవణీయత పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. . ఈ సమస్యను తాను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించానని, ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ కూడా ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. దెబ్బతిన్న ప్రతి కొబ్బరి మొక్క స్థానంలో కొత్త మొక్క నాటేందుకు ఒక్కో మొక్కకు రూ.1,000 చొప్పున ఆర్థిక సహాయం అందించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. కొత్త మొక్కలు నాటడంతోనే సమస్య పరిష్కారం కాదని మంత్రి స్పష్టం చేశారు. కాలువలు, డ్రెయిన్లలో పూడిక తొలగించ కుండా ఎన్ని మొక్కలు నాటినా, ఎంత పెట్టుబడి పెట్టినా ఆశించిన ఫలితం ఉండదన్నారు. అందుకే సమస్యకు మూలమైన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మొదటి విడతలో శంకరగుప్తం కాలువ పనులకు నిధులు కేటాయించామని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పటికే శంకుస్థాపన చేశారని తెలిపారు. ఈ పనులు పూర్తయితే రెండు, మూడు నియోజకవర్గాల్లో ఉప్పునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.

మిగిలిన కాలువలను కూడా ఒక సమగ్ర ప్రాజెక్టుగా చేపట్టి శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.కొబ్బరి రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక సహాయం

అందిస్తున్నామని మంత్రి తెలిపారు. కొబ్బరి అభివృద్ధి మండలి (అఆః) సహకారంతో 2017-18 నుంచి 2024-25 వరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 5,250 హెక్టార్లను పథకం పరిధిలోకి తీసుకొచ్చినట్లు వివరించారు.

## బీసీలకు 34 శాతం

### రిజర్వేషన్ల కేబినెట్ నిర్ణయం హర్షణీయం

నిలబెట్టిన బీసీ కార్యకర్తలకు రాజకీయంగా సముచిత గౌరవం, అవకాశాలు కల్పించాలన్నదే మా ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు.నిన్నటి వరకు పార్టీ కోసం జెండా మోసిన సామాన్య బీసీ కార్యకర్త రేపు అదే గ్రామంలో సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధిగా ప్రజలకు నాయకత్వం వహించాలి. బీసీలకు అవకాశాలు కల్పించడమే కాదు వారిని అధికారంలో భాగస్వాములను చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని అనిత తెలిపారు.స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న 24.15 శాతం బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని వేయడం, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. తెలుగుదేశం అవకాశాలు కల్పిస్తే అదే స్ఫూర్తితో సీఎం చంద్రబాబు బీసీలను నాయకత్వ స్థానాల్లో నిలబెడుతున్నారని పేర్కొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముద్దాయికి రూ.10 వేల జరిమానా

**- మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తి**
**- న్యాయస్థానం ఎదుట హాజరు.. రూ.10 వేల జరిమానా**
**- డ్రంక్ అండ్ డ్రైవ్‌పై నిరంతరం తనిఖీలు: ఎస్సై బి. గోపాల్**

ఐ ఎన్ బి టైమ్స్ దుర్గి, ఆగస్టు 18: రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా దుర్గి పోలీసులు నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తికి న్యాయస్థానం రూ. 10,000 జరిమానా విధించింది.రావులపురం గ్రామానికి చెందిన పట్రా శ్రీకాంత్ బాబు మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డాడు. ఈ ఘటనపై దుర్గి పోలీస్ స్టేషన్ ఎస్సై బి. గోపాల్ కేసు నమోదు చేసి, నిందితుడిని మాచర్ల ××వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. నాగభూషణ్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయస్థానం నిందితుడికి రూ. 10,000 జరిమానా విధించింది. ఈ సందర్భంగా ఎస్సై బి. గోపాల్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల వాహనంపై నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఒక్క వ్యక్తి నిర్లక్ష్యం కారణంగా వాహనదారుడితో పాటు రహదారిపై ప్రయాణిస్తున్న ఇతరులు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు.వాహనదారులు మద్యం సేవించిన తర్వాత వాహనం నడపకుండా, ప్రత్యామ్నాయంగా కుటుంబ సభ్యులు లేదా స్నేహితుల సహాయం తీసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు.అలాగే యువత సరదా కోసం మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని ఎస్సై సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు.దుర్గి మండల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్సై



బి. గోపాల్ స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు
. ప్రజలందరూ పోలీసులకు సహకరిస్తూ రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

# కేపీహెచ్‌బీలో సీవర్ క్లీనింగ్ డ్రైవ్

**డైపర్లు, ప్లాస్టిక్‌లు వేయొద్దని నివాసితులకు సూచనలు**



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 18
కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్‌లో మురుగునీటి పైపుల్లో పదేపదే అడ్డంకులు ఏర్పడుతున్న నేపథ్యంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బి అధికారులు శుభ్రత డ్రైవ్ నిర్వహించారు. స్థానికుల ఫిర్యాదుల మేరకు చేపట్టిన ఈ చర్యలో, మురుగునీటి పైపుల్లో చెత్త పేరుకుపోవడంతో డ్రైనేజీ సమస్యలు ఎదురవుతున్నట్లు గుర్తించారు. 'సీవరేజ్ కాప్స్' బృందం ఆధ్వర్యంలో, సీవరేజ్ సూపర్‌వైజర్ పర్యవేక్షణలో ఈ శుభ్రత పనులు జరిగాయి. కేపీహెచ్‌బీ కాలనీ, వాసంత్ నగర్ వార్డుల మేనేజర్‌గా ఉన్న మమత, మార్గదర్శకత్వం అందించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడంలో 7వ ఫేజ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కూడా సహకరించారు.
పరిశీలనలో డైపర్లు, శానిటరీ ప్యాడ్లు, పాలిథిన్ కవర్లు పైపుల్లో బ్లాక్ అవుతూ మురుగునీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బి కూకట్‌పల్లి జోన్ జనరల్ మేనేజర్ హరిశంకర్, కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ త్రినాధరావు నివాసితులకు సూచనలు చేశారు.టాయిలెట్‌లోకి లేదా మురుగునీటి లైన్‌లోకి ఘన వ్యర్థాలను వేయకూడదని వారు స్పష్టం చేశారు. అలా చేస్తే మురుగునీటి పొంగిపొర్లడం, దుర్వాసన, ఆరోగ్య సమస్యలు, నిర్వహణ ఖర్చులు పెరగడం వంటి ఇబ్బందులు వస్తాయని హెచ్చరించారు.డైపర్లు, శానిటరీ ఉత్పత్తులు, ప్లాస్టిక్ వస్తువులు, వైప్స్ వంటి వ్యర్థాలను సరైన చెత్త సేకరణ విధానం ద్వారానే పారవేయాలని హెచ్‌ఎండబ్ల్యూఎస్–ఎస్‌బి కోరింది. మురుగునీటి లైన్లను శుభ్రంగా ఉంచేందుకు ప్రజల సహకారం అత్యవసరమని అధికారులు తెలిపారు.

# 22న జనసేన ఆత్మయ సమ్మేళనం

**పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా నేతలు**




హనుమకొండ ,ఆగస్ట్18 జనసేన పార్టీ జిల్లా ముఖ్య నాయకులు గాదె పృథ్వీ, పద్మజాదేవి, గడ్డం రాకేష్ మంగళవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ముందుగా ఈ నెల 22న హనుమకొండ కేంద్రంగా జరగనున్న ఓరుగల్లు జనసైనికుల ఆత్మీయ సమావేశం పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో జనసైనికులతో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.
ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు పార్లమెంట్ సెగ్మెంట్ల జనసైనికులతో హనుమకొండ కేంద్రంగా ఈనెల 22 శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గతంలో వరంగల్ జిల్లా సమస్యలపై జనసేన పోరాటం చేసిందని, రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేస్తూ ప్రజాసమస్యలపై మరింత చురుగ్గా పోరాడుతామన్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో జనసేన జెండా ఎగరడం ఖాయం అని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి ప్రతి ఒక జనసైనికుడు హాజరై విజవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నేతలు పలువురు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తో పోలిస్తే రెండింతలుగా భూ ఆక్రమణలు

**- 22ఎ నిషేధిత జాబితా పేరుతో దోపిడీకి స్కెచ్**
**-రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల రాజేందర్**

హైదరాబాద్,ఆగస్ట్18 గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూ అక్రమాల కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూ దోపిడీ రెండింతలు పెరిగిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేసీఆర్, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం ప్రజలకు కేటాయించిన భూములు, పరిశ్రమల కోసం ఇచ్చిన స్థలాలు, చివరకు ప్రభుత్వమే లేఅవుట్లు వేసి విక్రయించిన భూములను సైతం 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం దారుణమని ఈటల మండిపడ్డారు. దశాబ్దాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూములను లాక్కోవడం వెనుక భూమాఫియాకు అప్పగించే కుట్ర ఉందని ఆరోపించారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేసినప్పటికీ భూములను లాక్కునే ప్రభుత్వాల విధానంలో ఎలాంటి మార్పు రాలేదని ఈటల విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం భూ దందాలకు పాల్పడితే.. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అదే భూములను సెటిల్‌మెంట్ చేసుకుంటోందని ఆరోపించారు. గతంలో జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఖర్చు చేసిన డబ్బులు ఇలాంటి భూ దందాల ద్వారా వచ్చినవేనంటూ ఈటల సంచలన ఆరోపణలు చేశారు. గల్ఫ్ ఆయిల్ కంపెనీకి చెందిన భూములు ఫీనిక్స్ కంపెనీ ద్వారా ఎలా చేతులు మారాయో అందరికీ తెలుసని ఈటల పేర్కొన్నారు. ఈ వ్యవహారాల్లో పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. పేదలు, రైతులకు అన్యాయం చేస్తూ రియల్ ఎస్టేట్ మాఫియాలకు కొమ్ముకాయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మున్నేరులో గుర్తుతెలియని మహిళా మృతదేహం

ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల ఆగస్టు 18:
మండల పరిధి లోని కీసర గ్రామం లో మంగళవారం మధ్యాహ్నం సమయం లో మున్నేరు పై ఉన్న పాత బ్రిడ్జి క్రింద మున్నేరు నదిలో సుమారు 30 నుంచి 40 సంవత్సరాలు వయసు కలిగిన గుర్తు తెలియని మహిళా మృత దేహం నదిలో నీటిలో ఉన్నది. సదరు మహిళా మృత దేహం పై ఎరుపు, పసుపు, ఆకు పచ్చ రంగు గళ్ళ డిజైన్ కలిగిన పంజాబీ టాప్ మరియు ఎరుపు రంగు లెగ్గిన్ ధరించ బడి ఉన్నది. సదరు మహిళ మృత దేహం యొక్క కుడి చేతి పై ఖవీ అను అక్షరాలు కలిగిన పచ్చ బొట్టు ఉన్నది. మేడలో తాయాతు వుంది. ఈ ఘటన పై కంచికచర్ల పోలీస్, కీసర ఎ=ూ ఇచ్చిన పిర్యాదు మేరకు కంచికచర్ల పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పై మహిళా మృత దేహం గురించి ఆచూకీ తెలిసిన వారు
కంచికచర్ల సబ్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 9440796460, కంచికచర్ల పోలీస్ స్టేషన్ ల్యాండ్ లైన్ నెంబర్ 0867 8274333 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.





# గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రంలో రైతుల క్షేత్ర పరిశోధన వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పంటలను ఎంపిక చేసుకోవాలి




ఐ ఎన్ బి టైమ్స్ జగ్గయ్యపేట ఆగస్టు18:నందిగామ మరియు కంచికచర్ల మండలాలకు చెందిన పలువురు రైతులు గరికపాడులోని కృషి విజ్ఞాన కేంద్రాన్నిసంద ర్శించి, అక్కడ నిర్వహిస్తున్న వివిధ పంటల క్షేత్ర పరిశోధనలు, ప్రదర్శన క్షేత్రాలను పరిశీలించడం జరిగి ంది. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రంలోని శాస్త్రవేత్తలు రైతులతో సమావేశమై, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు చేయాల్సిన పంటలు, విత్తన ఎంపిక, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర పోషక యాజమాన్యం, నీటి యాజమాన్యం మరియు చీడపీడల నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు.ప్రత్యేకంగా ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో వచ్చే మార్పులను దృష్టిలో ఉంచుకొని, రైతులు పంటలను ఎంపిక చేసుకునే విధానం, తక్కువ నీటితో సాగు చేయగల పంటలు, వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన రకాలు మరియు పంటల సాగులో పాటించాల్సిన ముఖ్యమైన యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తలు రైతులతో విస్తృతంగా చర్చించారు.అలాగే, పంటలలో అధిక దిగుబడులు సాధించడంతో పాటు, సాగు ఖర్చులను తగ్గించుకోవడంసమయానుకూలంగా ఎరువులు మరియు పురుగుమందులను వినియోగించడం, చీడపీడలను తొలిదశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం వంటి అంశాలపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నందిగామ సహాయ వ్యవసాయ సంచాలకులు ఐ.కె. శ్రీనివాస్ , నందిగామ మరియు కంచికచర్ల మండల వ్యవసాయ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.రైతులు కృషి విజ్ఞాన కేంద్రంలోని శాస్త్రవేత్తలతో తమ పంటలకు సంబంధించిన సమస్యలను చర్చించి, ఆధునిక సాగు పద్ధతులు మరియు వాతావరణ అనుకూల వ్యవసాయంపై పలు సూచనలు పొందారు. ఈ విధమైన క్షేత్రస్థాయి రైతు అవగాహన కార్యక్రమాలు రైతులకు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు, స్థిరమైన వ్యవసాయం, మెరుగైన దిగుబడులు మరియు రైతుల ఆదాయ వృద్ధికి ఎంతో దోహదపడతాయని అధికారులు తెలిపారు.

# భారతమాత ముద్దుబిడ్డ తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న జనసేన నాయకులు: ప్రేమ కుమార్



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 18
మంగళవారం కెపిహెచ్బి కాలనీ 3 వ ఫేస్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమమునకు తెలంగాణ రాష్ట్ర గౌడ సంగ నాయకులు రాజేష్ గౌడ్, వినోద్ గౌడ్ ఆహ్వానం మేరకు కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టేడ్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ముఖ్య అతిథిగా హాజరై పాపన్న గౌడ్ చిత్రపట్టానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం గౌడ సంగ నాయకులు ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, పోలబోయిన శ్రీనివాస్ ,గౌడ సంగ నాయకులు , సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అసలే రోడ్డు కష్టాలు..

**ఆపై నిర్లక్ష్యపు నిర్మాణాలు..- అడిగే వారే లేరని.**



ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 18 శేరిలింగంపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా పెయింటింగ్ కల్వర్టులు డ్రైనేజీలు పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్లకు పదవి కాలంలోనే అనుమతిం చింది. వాళ్లు ఏర్పాటు చేసుకున్న కాంట్రాక్టర్లు నిర్లక్ష్యపు నీడలో ప్రజలకు ఇబ్బందులు. మరోవైపు రాకపోగాలకు బందు చేస్తూ గోపీ చెరువులోకి వెళ్లే కల్వర్టును నిర్లక్ష్యంతో నిర్మాణం చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారం శేరిలింగంపల్లి 106 డివిజన్ లోని పాపి రెడ్డి కాలనీ కి వెళ్లే మార్గంలో జరిగిన యదార్థ సమస్య. గత కొన్ని సంవత్సరాల క్రితం రాజీవ్ గృహకల్ప నుంచి పాపి రెడ్డి కాలనీ వెళ్లే మార్గంలో కల్వర్టు గుంతలుగా ఏర్పడింది. దీని నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ శిలాఫలకాలు ఏర్పాటు చేసి పనులు ప్రారంభించిన నేటి వరకు పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. గోపీ చెరువులోకి మురుగునీరు వెళుతుంది. ఆ నీటి సంపు పూర్తిగా పగిలిపోయి కుంగిపోవడంతో అనేక ప్రమాదాలు సంభవించే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. దీనితో పాటు కల్వర్టు నిర్మాణం నిమ్మకు నేరేడు తినట్లేదు చేపట్టడంతో రాకపోకలకు తీవ్రతరాయం కలిగిందని స్థానిక ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు.

# గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రంలో రైతుల క్షేత్ర పరిశోధన వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పంటలను ఎంపిక చేసుకోవాలి




ఐ ఎన్ బి టైమ్స్ జగ్గయ్యపేట ఆగస్టు18: నందిగామ మరియు కంచికచర్ల మండలాలకు చెందిన పలువురు రైతులు గరికపాడులోని కృషి విజ్ఞాన కేంద్రాన్నిసందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న వివిధ పంటల క్షేత్ర పరిశోధనలు, ప్రదర్శన క్షేత్రాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రంలోని శాస్త్రవేత్తలు రైతులతో సమావేశమై, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు చేయాల్సిన పంటలు, విత్తన ఎంపిక, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర పోషక యాజమాన్యం, నీటి యాజమాన్యం మరియు చీడపీడల నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. ప్రత్యేకంగా ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో వచ్చే మార్పులను దృష్టిలో ఉంచుకొని, రైతులు పంటలను ఎంపిక చేసుకునే విధానం, తక్కువ నీటితో సాగు చేయగల పంటలు, వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన రకాలు మరియు పంటల సాగులో పాటించాల్సిన ముఖ్యమైన యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తలు రైతులతో విస్తృతంగా చర్చించారు. అలాగే, పంటలలో అధిక దిగుబడులు సాధించడంతో పాటు, సాగు ఖర్చులను తగ్గించుకోవడంసమయానుకూలంగా ఎరువులు మరియు పురుగుమందులను వినియోగించడం, చీడపీడలను తొలిదశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం వంటి అంశాలపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నందిగామ సహాయ వ్యవసాయ సంచాలకులు ఐ.కె. శ్రీనివాస్ , నందిగామ మరియు కంచికచర్ల మండల వ్యవసాయ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

రైతులు కృషి విజ్ఞాన కేంద్రంలోని శాస్త్రవేత్తలతో తమ పంటలకు సంబంధించిన సమస్యలను చర్చించి, ఆధునిక సాగు పద్ధతులు మరియు వాతావరణ అనుకూల వ్యవసాయంపై పలు సూచనలు పొందారు. ఈ విధమైన క్షేత్రస్థాయి రైతు అవగాహన కార్యక్రమాలు రైతులకు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు, స్థిరమైన వ్యవసాయం, మెరుగైన దిగుబడులు మరియు రైతుల ఆదాయ వృద్ధికి ఎంతో దోహదపడతాయని అధికారులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో పాస్టర్ దుర్మరణం



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ ఆగష్టు 18:

విష్ణు పూరి నుండి మడికొండకు ఓ ఆర్ ఆర్ మీదుగా వెళుతున్న ఆటో అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న లోతైనా గుంటలో పల్టీలు కొడుతూ బోల్తా పడింది. ఆటో నడుపుతున్న డ్రైవర్ నలిమెల ప్రభాకర్ అనే వ్యక్తి మరణించాడు. అందులో ప్ర యాణిస్తున్న వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ధర్మసాగర్ మండల కేంద్రంలో పాస్టర్ గా ప్రజలకు సేవాలందిస్తూ.., జీవనోపాధి కోసం ఆటో డ్రైవర్ గా పనిచేసే ప్రభాకర్ రోజువారీ క్రమంలో విష్ణుపురి నుండి మడికొండ వైపుగా వెళుతూ ఉండగా ఆటో మడికొండ బ్రిడ్జి దగ్గర సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. వెంటనే ఎంజీఎం కు 108 ద్వారా తీసుకువెళ్లగా ఆయన అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు. పాస్టర్ నల్లిమెల ప్రభాకర్ గారి మృతి పట్ల నాయకులు, పాస్టర్స్, విశ్వాసులు విచారం వ్యక్తం చేశారు. మడికొండ సీ ఐ పుల్యాల కిషన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కలెక్టరేట్ భవనంలో సర్దార్ పాపన్న జయంతి వేడుకలు



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ ఆగష్టు 18: హనుమకొండ జిల్లా సమీకృత పరిపాలన భవనంలో ని సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్,బీసీ నేతలు పాపన్న చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. ఆయన చేసిన పోరాటము త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం పాపన్న ఆశయాలు,బీసీల అభ్యున్నతి పై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రజల కోసం చేసిన సేవలను, తిరుగుబాటులను స్మరించుకుంటూ కొనియాడారు.

# బహుజనుల కోసం పోరాడిన వీరుడు సార్వాయి పాపన్న: బండి రమేష్



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 18

బహుజనుల బాగుకోసం కత్తిపట్టిన పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు జనతానగర్ ,మూసాపేటలో శేఖర్ గౌడ్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో టిపీసీసీ ఉపాధ్యక్షులు,కూకట్పల్లి పార్టీ ఇంచార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొని పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బహుజన రాజ్య స్థాపనకు సర్వాయిపాపన్న పోరాటం చేసి చరిత్రలో చిరస్మరణీయుడు అయ్యారని .. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బహుజనులకు సముచిత స్తానం కల్పించి గౌరవించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు కార్క్ పెంటయ్య, డివిజన్ ప్రెసిడెంట్ తూము సంతోష్ , డివిజన్ ప్రెసిడెంట్ కలికోట శంకర్, సీనియర్ నాయకులు సునీల్, నాగరాజు, యూత్ కాంగ్రెస్ సలీం, సీనియర్ నాయకులు చున్నుపాషా, కేబుల్ శ్రీను, మధు, సప్పిడి భాస్కర్, సచిన్, లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# నేను ప్రజల మనిషిని... నిత్యం ప్రజల్లోనే ఉంటా...?

**సీఎం ఆశయ సాధన కోసం కృషి చేస్తున్న..టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్.**



ఐ ఎన్ బి. టైమ్స్ ఆగస్టు 18 శేరిలింగంపల్లి ప్రతినిధి:ఖ ప్రజా సమస్యలు పరిష్కరించడం ఎలా లక్ష్యంగా భావిస్తానని. ప్రజలు దేవుళ్ళు కాలనీలు దేవాలయాలుగా మార్చేందుకు కృషి చేస్తున్నానని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల సుడిగుండంలో కొన్ని కాలనీలు ఉన్నాయని. డ్రైనేజీలు. త్రాగునీటి సమస్య. వీకర్ సెక్షన్ కాలనీలలో పేద ప్రజల ఇబ్బందులు పరిష్కరించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో ముందుకు తీసుకు వస్తున్నామని జగదీశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు. ఒక ప్రక్క ప్రజా సమస్యలు. మరో ప్రక్క పార్టీ ప్రధాన లక్ష్యాలు తీర్చుకుంటూ పోవడమే నా ప్రధాన ఎజెండాగా భావిస్తానన్నారు. నియోజకవర్గంలోని శేర్లింగంపల్లి. ఆఫీస్ పెట్. మాదాపూర్. హైటెక్ సిటీ గచ్చిబౌలి. కొండాపూర్. మియాపూర్. చందానగర్. హైదర్ నగర్ డివిజన్లో అభివృద్ధి కోసం పాదయాత్రలతో పాటు తోటి కార్యకర్తలను. జిహెచ్ఎంసి అధికారులను వెంటబెట్టుకొని సమస్యలను వారి దృష్టికి తీసుకువస్తున్నా మన్నారు. ప్రతినిత్యం నా ఇల్లే ప్రజావాణిగా మారిందని. అందుకోసం నేను ఎంతో గర్వించదగ్గ విషయం గా భావిస్తున్నా మన్నారు. ప్రతిరోజు సమస్యలతో వినతి పత్రాలు వస్తుంటే నాకు సంతోషంగా ఉందని. వాటిని పరిష్కరించడమే నా ఉద్దేశమన్నారు. పనిగట్టుకుని కొన్ని పార్టీలు రాష్ట్ర ముఖ్యమంత్రి పైన నిరసనలు చేయడం విడ్డురంగా ఉందని దుయ్యబట్టారు. ప్రతినిత్యం ప్రతి కాలనీలలో డివిజన్లో వెళ్లి సమస్యలు పరిష్కరించడం చేస్తుంటే ప్రజలు నిత్య నీరాజనాలు పట్టడం నాపూర్వ జన్మ సుకృత ఫలితమన్నారు. నియోజకవర్గంలో ఎన్నో జిల్లాల నుండి వచ్చి నియోజకవర్గంలో జీవనం గడుపుతున్నారని అలాంటి వారికి ప్రతినిత్యం సన్న బియ్యంతో ఐదు రూపాయల భోజనం అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా భావించామన్నారు. రాబోయే ఎన్నికలలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా... నా నోట కాదు ప్రజల మాట...

రాబోయే ఎన్నికలలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించే అవకాశం ఉందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్



గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి ముద్దుబిడ్డగా తెలంగాణ పోరు. ధీరత్వం. గౌడ కులానికి అప్పుడుగా బీసీలకు అండగా నిలుస్తాడని ఆశ దృక్పథంతో బీసీల ఐక్యత అన్ని కులాల్లో సబండవర్ణాలు సంపూర్ణ మద్దతు లభిస్తున్నాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పేదోడైనా ధనవంతుడైన అందరిని సమానంగా చూసేది కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని స్పష్టం చేశారు

# కొత్త బోధనం పంచాయతీలో భారీ వాహనాల దూకుడు

**కొత్తగా వేసిన సీసీ రోడ్లు సైతం ధ్వంసం.. అధికారుల తనిఖీలు ఎక్కడ?**





ఐ ఎన్ బి టైమ్స్ -- రాజుపాలెం మండల ప్రతినిధి । ఆగస్టు 18

రాజుపాలెం మండలంలోని కొత్త బోధనం పంచాయతీ పరిధిలో గ్రామీణ సీసీ రోడ్లపై సామర్థ్యానికి మించి భారీ వాహనాలు, మట్టి టిప్పర్లు రాకపోకలు సాగిస్తుండటంతో కొత్తగా నిర్మించిన రోడ్లు సైతం ధ్వంసమవుతున్నాయి. రాత్రింబవళ్లు భారీ వాహనాలు తిరుగుతుండటంతో రోడ్లు దెబ్బతినడంతో పాటు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అటవీ శాఖ కంటితుడుపు తనిఖీలేనా?

అటవీ శాఖ సరిహద్దుల గుండా భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ శాఖాగత తనిఖీలు, పర్యవేక్షణ లోపించాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అనుమతులు, రవాణా నిబంధనలను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.


‘రాత్రింబవళ్లు మట్టి టిప్పర్లు శబ్దం చేస్తూ ఇష్టారాజ్యంగా వెళ్తున్నాయి. గ్రామీణ రోడ్లు పాడైపోతుంటే వాటిని తిరిగి బాగుచేసేది ఎవరు? వాహనాలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని అధికారులు ఎందుకు పరిశీలించడం లేదు?” అంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

### తక్షణ చర్యలు తీసుకోవాలి

కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రోడ్లు పూర్తిగా దెబ్బతినకముందే అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. రెవెన్యూ, మైనింగ్, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి భారీ వాహనాల రాకపోకలు, మట్టి తరలింపు మరియు సంబంధిత అనుమతులపై సమగ్రంగా పరిశీలించాలని గ్రామ, మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రజాధనంతో నిర్మించిన రోడ్లను కాపాడాలని వారు కోరుతున్నారు.

# ఒక శ్రమజీవి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ప్రజల మద్దతుతో అధికారాన్ని నిర్మించడం విప్లవాత్మక పరిణామం

**- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 18

ప్రజల శ్రమతో నిర్మితమైన రాజ్యంలో ప్రజలకే అధికారం ఉండాలనే పాపన్న సందేశం నేటికీ సజీవంగానే ఉంది.

గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని గౌడ సంఘం, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్ష్యులు రాజేష్ గౌడ్, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రాచమల్ల శేఖర్ గౌడ్ ల ఆహ్వానాల మేరకు కెపిహెచ్బి టెంపుల్ బస్టాండ్ మరియు మూసాపేట్ లో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాలు కేవలం పాలనను అనుసరించే ప్రజలు మాత్రమే కాదని అవసరమైతే తమ హక్కుల కోసం పోరాడగలరని, తమ నాయకత్వాన్ని తాము నిర్మించుకోగలరని పాపన్న తన జీవితంతో నిరూపించాడు అని అన్నారు. భూస్వాములు, దేశముఖ్ లు, జాగీర్దార్లు వంటి స్థానిక అధికార కేంద్రాల ఆధిపత్యం సామాన్య ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపేది అని ఈ పరిస్థితులను చూసిన పాపన్నలో తిరుగుబాటు భావం బలపడింది, అయితే తన అసంతృప్తిని వ్యక్తిగత పోరాటానికే పరిమితం చేయలేదు వివిధ సామాజిక వర్గాల ప్రజలను సమీకరించి ఒక శక్తివంతమైన ఉద్యమాన్ని నిర్మించాడు. ప్రజల స్వయం పాలనకు ప్రతీకలు భారత చరిత్రలో రాజ్యాధికారం ప్రధానంగా వంశపారం పర్యంగా సంక్రమించిన కాలంలో, ఒక శ్రమజీవి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ప్రజల మద్దతుతో అధికారాన్ని నిర్మించడం విప్లవాత్మక పరిణామం. అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయానికి బాటలు వేసిన పోరాటయోధుడు అని పాపన్న జీవితంలో మనకు కనిపించే గొప్ప గుణం- ఓటమిని అంతి మంగా భావించకపోవడం. ఆయన జయంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు గోపిశెట్టి రాఘవేందర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షుడు దెంది అరవింద్ రెడ్డి, శేరి సతీష్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్, ఏఎంసీ డైరెక్టర్లు ఫణి కుమార్, సుధాకర్ రెడ్డి, భిక్షపతి గౌడ్, డివిజన్ మాజీ అధ్యక్షులు సతీష్ గౌడ్, కేబుల్ శ్రీను, రంగ మోహన్, నితీష్ గౌడ్, మణి గౌడ్, స్వరూప గౌడ్, పొన్నం రజిత గౌడ్, బచ్చు మల్లి, ప్రభాకర్, కిరణ్, పాండు ముదిరాజ్, శ్రీధర చారి, కళ్యాణ్ బాబు, దుర్గ ప్రసాద్, పలాస కిషోర్ గౌడ్, సత్యం గౌడ్, వినోద్ గౌడ్, రవీందర్ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, వెంకట్ గౌడ్, సాగర్ గౌడ్, వెంకటేష్ గౌడ్,

మోహన్ గౌడ్, గౌడ సంఘ సభ్యులు, నాయకులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.